01ATP16F_01ATP16F.qxd 16-01-2023 PM 10:37 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 17 జనవరి 2023 పేజీలు : 04




రిమోట్ ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

# 'రిమోట్ ఓటింగ్' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

-ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమీషనర్ రాజీవ్‌కుమార్ అధ్యక్షతన కార్యక్రమం

**ఉరవకొండ, జనవరి 16 ప్రభాతవార్త**

దేశ రాజధాని ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం నిర్వహించిన 'రిమోట్ ఓటింగ్' కార్యక్రమంలో ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాజీవ్‌కుమార్ అధ్యక్షతన దేశంలో ఎక్కడి నుండైనా ఓటు 'రిమోట్ ఓటింగ్' కార్యక్రమంపై దేశంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించగా తెలుగుదేశం పార్టీ తరుపున ఎమ్మెల్యే పాల్గొని పయ్యావుల కేశవ్ సదరు అంశంపై పార్టీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## వర్చువల్ సమీక్ష సమావేశం



వర్చువల్ సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ వారు ఢిల్లీ నుండి సోమవారం రాష్ట్రంలో 26 జిల్లాల ప్రభుత్వ అధికారులతో వర్చువల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు అనంతపురం నుంచి అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు పాల్గొని జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలను వివరించారు. పిల్లల మాదక ద్రవ్యాల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంయుక్తంగా యాక్షన్ ప్లాన్ తయారు చేసి అమలుకు శ్రీకారంచుట్టారు. పాఠశాలలకు సమీపంలో మద్యం దుకాణాలు, సిగరేట్ దుకాణాలు నిర్వహించకుండా, నిషేదిత మాదక ద్రవ్యాలు విక్రయం జరగకుండా చర్యలు చేపట్టాలి. మద్యం దుకాణాల్లో 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో ఉంచుకోరాదని, మాదక ద్రవ్యాల అనర్థాలపై విద్యార్థుల్లో అవాహన తేవాలి, ఈ వర్చువల్ సమావేంలో స్థానిక పోలీస్ వీడియో కానర్ఫరెన్స్ హాలు నుంచి డిసీఆర్బి సిఐ విశ్వనాథ్‌చౌదరి, సెబ్ అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ ఆసుపత్రి సైకియాట్రిస్టు శారద, ఐసిడిఎస్ అధికారులు సంధ్యారాణి, చంద్రకళ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తోపుదుర్తి కుటుంబానికి గ్రామాల్లో బ్రహ్మరథం



ఎమ్మెల్యేకు ఆహ్వానం పలుకుతున్న దృశ్యం

**అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో**

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి సొంత గ్రామమైన తోపుదుర్తి గ్రామంలో 140 సంవత్సరాల తర్వాత ఈ నెల 17, 18 తేదీల్లో జరుగుతున్న పెద్దమ్మ ఊరిదేవర కార్యక్రమానికి ఆహ్వానించేందుకు వెళ్తున్న తోపుదుర్తి చందుకు గ్రామాల్లో బ్రహ్మరథం పడుతున్నారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారి ఊరిదేవర కార్యక్రమంజరుగనుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామానికి వెళ్లి తోపుదుర్తి కుటుంబ సభ్యులు ఆహ్వానాలు పలుకుతున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూఊరుదేవర కార్యక్రమానికి రావాలని ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు. ఈ క్రమంలో తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డికి గ్రామాల్లో మేళ తాళాలతో అభిమానులు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఆహ్వానం పలుకుతున్నారు.



## ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

**అనంతపురం అర్బన్, జనవరి 16 ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారకరామారావు అని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ వర్దంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటలకు తెలుగు యువత, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం, తొమ్మిదిన్నర గంటలకు ఆర్ట్స్ కళాశాల ఎన్టీఆర్ విగ్రహం వద్ద విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం 10 గంటలకు ఎ న్టీఆర్ విగ్రహం శిల్పారామం వద్ద రాజీవ్‌కాలనీ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం, తిరిగి 11 గంటలకు లలిత కళా పరిషత్‌లో రక్తదాన శిభిరం, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం గణేష్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సాంస్కృతి కార్యక్రమాలుని ర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, అభిమానులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు.

## సోషల్ మీడియాలో వస్తున్న ఆ వార్తల్లో నిజం లేదు

**అనంతపురం క్రైం, జనవరి 16 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో 14 రోజుల్లో 16 మంది అదృశ్యం అయ్యారని సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మకండని జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ ఏడాది తొలి రోజు నుంచి ఇప్పటి వరకు ఒక చిన్నారితో కలిపి ఏడుగురు మిస్ అయినట్లు కేసులు కూడా నమోదు చేశాం. ఈ 7 కేసులను అనతి కాలంలోనే ఛేదించామని, ఇంకో కేసు మాత్రమే ఛేదించాల్సి ఉందని, ప్రజల్లో ఆందోళనలు, అలజడులు సృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అందులో పేర్కొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయల పరిరక్షణకు ఉమ్మడి మదన్ కృషి అభినందనీయం

- ఎమ్మెల్యే అనంత, షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి - హోరెత్తిన రాష్ట్రస్థాయి రాతిదూలం పోటీలు



రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న బైరెడ్డి సిద్దార్థరెడ్డి



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జనవరి 16 ప్రభాతవార్త**

నేటి తరానికి సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసేలా వైసీపీ యువ నేత ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డిలు కొనియాడారు.

అర్బన్ నియోజకవర్గ పరిధిలోని ఏ నారాయణపురం పంచాయితీలో వైసీపీ యువ నేత ఉమ్మడిమదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి రాతిదూళం లాగుడు పోటీలు ఆదివారం ముగిశాయి. ఆదివారం ప్రారంభ కార్యక్రమానికి షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు సీనియర్ విభాగంలో విజేతలుగా నిలిచిన వెనిగండ్ల రాముకు బైక్‌ను బహుకరించారు.

అదే విధంగా సాయంత్రం న్యూ క్యాటగిరి విభాగంలో విజేతలకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి బుల్లెట్ బైకును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలు పండుగ పూట గుర్తింపు నిచ్చేలా మన ఊరు, మన సంక్రాంతి కార్యక్రమాన్ని ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి భారీ వ్యయంతో కూడుకున్నప్పటికీ వాటి నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా ఆయా విభాగాలలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్, వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, వైసీపీ యువనేత లిఖిత్‌రెడ్డి, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ అమ్మకానికి శిక్ష..రైతు నమ్మకానికి రక్ష..!

- ఫలించిన నాలుగేళ్ల పోరాటం - బొప్పాయి రైతుకు దక్కిన పరిహారం

తాడిపత్రి, ప్రభాతవార్త : నకిలీ విత్తనాలతో నిండా మునిగిన ఓ రైతు వినియోగదారుల కమిషన్ ద్వారా రూ. 7 లక్షల పరిహారం పొందిన సంఘటన యాడికి మండలం తూట్రాళ్లపల్లిలో చోటు చేసుకుంది. తన నాలుగేళ్ల పోరాటం ఫలించిందని, నకిలీ విత్తనాలతో మోసపోయిన రైతులు న్యాయ పోరాటం చేస్తే ఆలస్యంగానైనా పరిహారం పొందవచ్చని ఈ రైతు నిరూపించాడు. ఏడు ఎకరాల్లో బొప్పాయి సాగు చేసి నకిలీ విత్తనాలతో నష్టపోయి వినియోగదారుల సమస్యల పరిష్కార కమిషన్‌ను ఆశ్రయించి పరిహారం పొందిన తూట్రాళ్లపల్లి రైతు నాగిరెడ్డిపై ప్రత్యేక కథనం.

**7 ఎకరాల్లో సాగుబడి..నష్టమే దిగుబడి..!**

యాడికి మండలం తూట్రాళ్లపల్లికి చెందిన రైతు వెంకటనాగిరెడ్డి 2018లో తనకున్న ఏడు ఎకరాల్లో 8,500 మొక్కలు నాటాడు. జైయిన్ ఇరిగేషన్ సిస్టమ్ విత్తన కంపెనీ ప్రకటించినట్లుగా బొప్పాయి చెట్లు ఏపుగా పెరిగాయి కాని దిగుబడి అత్యంత నిరాశాజనకంగా వచ్చింది. ఒక్కో మొక్క రూ. 16.50 లు వంతున రూ. 1,40,250 లు వెచ్చించి కొనుగోలు చేస్తే నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేసినా ప్రయోజనం దక్కలేదు. అన్ని ఆధారాలతో కంపెనీ ప్రతినిధులను రైతు సంప్రదించగా స్పందన కరవైంది.



**ఫలించిన నాలుగేళ్ల పోరాటం..!**

పంట దిగుబడిలో నష్టం వాటిల్లడంతో బాధిత రైతు వెంకటనాగిరెడ్డి జిల్లా కేంద్రంలోని వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదికను ఆశ్రయించాడు. రూ. 6 లక్షల పంట దిగుబడి రావాల్సి ఉండగా పెట్టుబడి కూడా దక్కలేదని, తనకు మొక్కలు అంటగట్టిన కంపెనీపై తగిన చర్యలు తీసుకొని తనకు పరిహారం చెల్లించేలా చూడాలని ఫిర్యాదు చేశాడు. కంపెనీ ప్రతిని ధులైన జలగాన్‌కు చెంది న ఎమ్‌డీ, హైదరా బాద్‌కు చెందిన ఆ కం పెనీ ఆథరైజ్డ్ డీలర్, స్థానికంగా ఉండి మొ క్కలకు సొమ్ము కట్టిం చుకున్న గోవర్ధన్‌రె డ్డిల ను ప్రతివాదులుగా పేర్కొ ంటూ వినియోగదా రుల ఫోరంలో 2019 జనవరి 28 వ్యాజ్యం దాఖలు చేశాడు. వ్యవసాయ శాస్త్రవే త్తలు, జిల్లా కలెక్టర్ నివేదికల ఆధారంగా బాధిత రైతుకు తీర్పు వెలువడిన నెలలోగా రూ. 7,02,000లు చెల్లించాలంటూ వినియోగ దారుల ఫోరం 2022 డిసెంబరు 29న ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో రూ. 6,72,000లు పంట నష్టానికి పరిహారం గానూ, మానసికంగా వేదించి నందుకు రూ.20,000లు, వ్యాజ్యం ఖర్చు లకు రూ. 10,000 లు వంతున చెల్లించాలని ఫోరం సూచించింది.

← కాపురాని బొప్పాయిని చూపిస్తున్న రైతు నాగిరెడ్డి

## ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తాం

- జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, జనవరి 16 ప్రభాతవార్త**

ఉద్యోగుల సంక్షేమానికి తమ పాలక వర్గం కృషి చేస్తుందని జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. పంచాయితీరాజ్ మినిస్టీరియల్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా సోమవారం ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మినిస్టీరియల్ సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణరెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, జడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డిలు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్‌నేతలు జడ్పీ చైర్మన్‌కు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ప్రధానంగా జీఓ ఎంఎస్ నెంబర్ 674 ద్వారా జిల్లా పరిషత్‌నకు జరిగే నష్టాన్ని వారు వివరించారు.

పంచాయితీ రాజ్ శాఖ అభివృద్ధిలో భాగంగా డివిజనల్ అభివృద్ధి అధికారుల పోస్టుల మంజూరు కొరకు జిల్లా పరిషత్‌లో 38 మంది గెజిటెడ్ పోస్టులు రాష్ట్రంలోని 13 జిల్లా పరిషత్‌లో 23 మంది పరిపాలన అధికారుల పోస్టులు సరెండర్ చేయడం వల్ల పంచాయితీ రాజ్ ఉద్యోగులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పంచాయితీరాజ్ ఉద్యోగులకు ఇబ్బందిగామారిన జీవోను సడలించే విధంగా సహకరించాలని వారు ఈ సందర్భంగా చైర్మన్‌ను కోరారు.

కార్యక్రమంలో ట్రేడ్‌కౌన్సిల్ సభ్యులు బాబా ఫకృద్దీన్, రమేష్‌బాబు, నాయకులు షేక్షావలి, ఫణిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ కళలు సాంప్రదాయాలను బతికించుకుందాం

**బుక్కరాయసముద్రం జనవరి 16 ప్రబాతవార్త**

కనుమెరుగౌతున్న కళలను సాప్రదాయాలను బతికించుకుందామని చెదుళ్ళ గ్రామ సర్పంచు శ్రీనివాసురెడ్డి పిలుపునిచ్చారు. సంక్రాంతి పండుగ సందర్భంగ ఆదివారం చెదుళ్ళ గ్రామంలో ముగ్గుల పోటినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగ వైసిపి నాయకులు బుక్కరాయసముద్రం ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి, కాలవ నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగ సర్పంచు శ్రీనివాసురెడ్డి మాట్లడుతు సంక్రాంతి పండుగ రైతుల పండుగ ఈ పండుగకు కష్టపడి రైతులు పండించిన పంటలు ఇంటికి తెచ్చుకొని నవధాన్యలను పూజించి కుటుంబసభ్యలంత కలసి మెలసి సుఖసంతోషాలతో జరుపుకొనే తొలిపండుగ. భోగి, సంక్రాంతి పర్వదినాన ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసుకొంటారు. కనుమ రోజు ప్రత్యేకంగ ఎద్దులను పూజిస్తారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన 5 మందికి బహుమతులు అందజేశారు. ఇందులో మెదటి బహుమతి ఎల్ఇడి టివి గెలుపొందిన వారు హరిత, రెండవ బహుమతి బీరువా ప్రవళ్లిక, మూడవ బహుమతి గార్డెజ్‌మంచం వసంత, నాల్గో బహుమతి డ్రసింగ్ టేబుల్ దేవిప్రియ, ఐదవ బహుమతి టేబుల్ ఫ్యాన్ గెలుపొందిన వారు మేఘ నకి బహుమతులు అందజే శారు. వారితోపాటు ముగ్గుల పోటీ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ మండలి డైరెక్టర్ రుషింగప్ప, ఎంపిటీసీ అంజనరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, వాసుదేవరెడ్డి, ఎర్నాగిరెడ్డి, నాగలింగ, భాస్కర్‌రెడ్డి, శేషానందరెడ్డి, రాముల ప్ప, నాగేశ్వ రరెడ్డి, వాలంటరీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




బహుమతులు అందజేస్తున్న నాయకులు

షాపులలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

మూడు కోట్లు కుచ్చుటోపి 4 లో...

వీరసింహారెడ్డి చిత్ర యూనిట్‌కి ఘన స్వాగతం

సంక్రాంతి పండుగ పర్వదినాన ఘనంగా రథోత్సవం

రైలు ఢీకొన్న ప్రమాదంలో 53గొర్రెలు మృతి

బిందు తుంపర సేద్యంతో అధిక దిగుబడులను పెంపొందించుకోవచ్చు : పిడి సుదర్శన్ 2 లో...

## శివాలయానికి గోపురం కలశం వితరణ



కమిటీ సభ్యులకు కలశం అందచేస్తున్న అంబికా దంపతులు

**హిందూపురం టౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

పట్టణంలోని త్యాగరాజనగర్‌లో పునర్‌నిర్మిస్తున్న నర్మదేశ్వర శివాలయానికి టిడిపి నాయకులు అంబికా లక్ష్మీనారాయణ దంపతులు సోమవారం గర్భగుడి గోపురం కలశాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా అంబికా మాట్లాడుతూ ఆలయం నిర్మాణంలో తన వంతు బాధ్యతగా ఈ గోపురం కలశాన్ని అందచేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అశ్వర్థనారాయణమూర్తి, కమిటీ సభ్యులు గోవిందురెడ్డి, ప్రదీప్, అశోక్, సాయిచరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీని వీడి టిడిపిలోకి చేరిక



టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, జనవరి 16 ప్రభాతవార్త**

సీఎం అసమర్థ పాలన ఓర్వలేకనే తెలుగుదేం పార్టీలోకి చేరమని వైసీపీ పార్టీ వీడి తెలుగు దేశం పార్టీలోకి చేరిన కార్యకర్తలు తెలిపారు. వైసీపీ పాలన అభివృద్ధి శూన్యం అన్నారు. మడకశిర మండల పరిధిలోని ఆమీదాల గొంది పంచాయితీ హెచ్‌ఆర్ పాళ్యం గ్రామానికి చెందిన పది కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ నుంచి తేదేపాలోకి చేరిన వారు మాట్లాడుతూ.. సీఎం జగన్ ప్రభుత్వంలో అభివృద్ధి అనేది శూన్యమని వారు తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసిన రోడ్ల గుంతలు మయంగా మారాయని వారు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర నియోజకవర్గంలో ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. ఆ అభివృద్ధిని చూసి తాము ఈ పార్టీలోకి చేరామని ఈర పెన్నప్ప, హనుమంతరాయప్ప తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ మండల జనరల్ సెక్రెటరీ రంగేగౌడ్, ఎల్ఐసి రామచంద్ర, సిద్దారెడ్డి, మాజీ సర్పంచు నాగరాజు, పంచాయితీ అధ్యక్షులు లోకేష్, మంజు, శివ, నాగన్న, తదతరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం



గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

**రొద్దం. జనవరి 16 ప్రభాతవార్త**

రొద్దం మండల కేంద్రంలోని శ్రీ టచ్ ఇంగ్లీమీడియం స్కూల్ నందు సోమవారం నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి కరస్పాండెంట్ ఆర్. అంజినరెడ్డి హాజరైయ్యారు. అలాగే 2010-2011 లో 10వ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థిని, విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చి ఒకరికొకరు కరా చలనం చేసుకుని విద్యను అభ్యసించిన ఆరోజుల గురించి గుర్తు చేసుకుని అందరు కలుసుకోవడంతో సంతోషం వ్యక్తం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తిమ్మారెడ్డి, విశ్వనాథ్, ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు.

## సచివాలయ కన్వీనర్‌గా శివన్న



శివన్న

**అగళి, జనవరి 16 ప్రభాతవార్త**

అగళి మండలంలోని సచివాలయాల కన్వీనర్‌గా నర్సాంబుది గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి శివన్నను సచివాలయ కన్వీనర్‌గా ఎంపిక చేశారు. స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆశీస్సులతో సచివాలయ కన్వీనర్‌గా ఎంపిక చేశారని ఎమ్మెల్యేకు వైఎస్ఆర్‌సిపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. వెస్ఆర్‌సిపికి అహర్నిశలు కష్టపడినందుకు వైఎస్ఆర్‌సిపి గుర్తించి ఎమ్మెల్యే సహకారంతో సచివాలయ కన్వీవనర్‌గా ఎంపిక చేశారని, అధిష్టానం ఎమ్మెల్యే తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని శివన్న అన్నారు.

## బసవన్న పూజలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీరాష్ట్రఉపాధ్యక్షులు

**అగళి, జనవరి 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని జంగమరపల్లి గ్రామంలో ఉన్న పురాతన బసవన్న స్వామి పూజలో సంక్రాంతి రోజు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరై పూజల్లో పాల్గొన్నారు. దేవాలయం విశేషాలను పూజారిని అడిగి తెలుసుకున్నారు. బసవన్నకు ప్రత్యక్షంగా అరటిపళ్లను తినిపించారు. బవసన్న గుడిలో జీవ సమాధికి మొక్కుకున్నారు. అనతరం ఈ పూజా కార్యక్రమాన్ని లోక్‌నాథ్‌కుమార్ చేయించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్న అనంతరం లోక్‌నాథ్ ఇంటికి గంగన్న ఇంటికి వెళ్లారు. లోక్‌నాథ్ తండ్రి శివన్న సీనియర్ తెలుగు దేశం నాయకులు అనారోగ్యంతో గతంలో మృతి చెందిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. వాటికి సేవ చేసిన వారికి తెలుగు దేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, తెలుగు దేశం పార్టీ నాయకులు తిప్పేస్వామి, జయప్ప, గంగప్ప, సర్పంచు నరసింహమూర్తి, చిక్కతిమ్మప్ప, మాజీ ఎంపిటిసి మల్లిక, యోగేష్, తిప్పేస్వామి, మాజీ వైఎస్ ఎంపిపి మల్లేష్, జంగమరపల్లి రాజు, మడకశిర తిమ్మరాజు జంగమరపల్లి గ్రామస్తులు ఉన్నారు.

## కోడి పందెం రాయుళ్లు అరెస్టు

**రొద్దం, జనవరి 16 ప్రభాతవార్త**

రొద్దం మండల పరిధిలోని వైటిరెడ్డి సమీపంలో కోడి పందాలు నిర్వహిస్తుండగా రొద్దం ఎస్ఐ నాగస్వామి , సిబ్బంది వెళ్లి కోడి పందెం నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని రూ. 28,500 లు తోపాటు ఆరు బైకులు తోపాటు 12 మంది కోడి పందెం రాయుళ్లను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు.

## ఘనంగా తేదేపా నేత సవితజన్మదిన వేడుకలు

**- పట్టణంలో భారీ ర్యాలీ, నూతన ఉత్సాహంలో నాయకులు కార్యకర్తలు**



అనాధ పిల్లల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సవిత

**పెనుకొండ, జనవరి 16 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత జన్మదిన వేడుకలు ఘనంగానిర్వహించారు. నియోజకవర్గ పరిధజలోని మండలాల నుంచి వేలసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సవిత జన్మదినాన్ని పురస్కరించుకుని ముందుగా హిందూపురం వద్ద ఉన్న సేవా మందిర్ వద్ద ఉన్న అనాధ ఆశ్రమంలో అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మార్గం మధ్యలో సోమందేపల్లి మండలం కేతగాని చెరువు, బ్రహ్మణపల్లి, రంగేపల్లి క్రాస్, సోమందేపల్లి వద్ద తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు ఆమె కారును ఆపి ఉత్సాహంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేకులను కట్ చేయించారు. గోరంట్ల మండలం నుంచి మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప ఆధ్వర్యంలో 50 కార్లు, 100 ద్విచక్ర వాహనాలతో సోమందేపల్లికి చేరుకున్నారు. అక్కడి నుంచి 100 కార్లు 600 ద్విచక్ర వాహనాల భారీ ర్యాలీతో పెనుకొండ కృష్ణదేవరాయల సర్కిల్‌కు చేరుకున్నారు. ఆమె రాక కోసమే ఎదురు చూస్తున్నా వందలాది మంది తెలుగు దేశం శ్రేణుల ఆమె ఘన స్వాగతం పలికి పక్క నుంచి పట్టణంలోకి ర్యాలీగా వచ్చారు. అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సవిత స్వగృహ వద్దకు చేరుకున్నారు. అక్కడ వేలాదిగా తరలివచ్చిన తెలుగు దేశం కార్యకర్తలు ఆమెకు పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలకు హ్యాజరైన వేలాది మంది నాయకులు కార్యకర్తలకు భోజన వసతి కల్పించారు. గతంలో ఏ పార్టీ నాయకుడిని ఇంత పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించిన దాఖలాలు లేవని, సవిత చరిత్ర తిరగరాస్తుందని పలువురు నాయకులు కార్యకర్తలు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సవితకు టికెట్లు ఇస్తే విజయం సాధిస్తుందంటూ తెలుగు దేశం శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**తెలుగు దేశం కుటుంబ సభ్యులకు నా కృతజ్ఞతలు : సవిత**

నా జన్మదిన వేడుకలను ఘనవిజయంగా నిర్వహించిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులందరికీ సవిత కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తన మీద నమ్మకంతో నన్ను ఆదరించిన తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నానన్నారు. వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుని వారి కుటుంబంలో సభ్యులుగా ఉంటున్నానన్నారు.

## వైసిపి ప్రభుత్వానిది నిరంకుశపాలన



మాట్లాడుతున్న బికె పార్థసారధి

**పరిగి, జనవరి 16 ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో నిరంకుశపాలన సాగిస్తోందని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారధి ఆరోపించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో భాగంగా సోమవారం మండలంలోని శ్రీరంగరాజు పల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్రాన్ని దోచుకుంటూ వ్యవస్థను భ్రష్టుపట్టిస్తోందన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్నామంటూ గొప్పగా చెప్పుకుంటూనే నిబంధనల పేరుతో పథకాలు ఆపేస్తున్నారన్నారు. మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించేందుకు టిడిపి తరుపున పోరాటం చేస్తామని అవసరమైతే కేంద్రం, రాష్ట్రపతి దృష్టికి తీసుకెళతామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైకాపా నుండి టిడిపిలోకి చేరాయి. టిడిపిలో చేరిన వారికి బికె పార్థసారధి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మినారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**-వడ్డే వెంకటోను సన్మానించిన వడ్డేర్లు**



సన్మానిస్తున్న దృశ్యం

**రొద్దం, జనవరి 16 ప్రభాతవార్త**

వడ్డేర ఆరాధ్యదైవం వడ్డేర ఓబన్న ఆశయ సాధనకు కృసి చేద్దామని టిడిపి వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ పిలుపు నిచ్చారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల కేంద్రంలోని వడ్డేర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి వడ్డేర సాధికర సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ హాజరైయ్యారు. ఈసందర్భంగా వడ్డేర ఓబన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వడ్డేర ఓబన్న ఆశయ సాధన కోసం ప్రతి వడ్డేర కులస్తులు,నాయకులు పని చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వడ్డేర ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించిలని, పాఠ్య పుస్తకాలలో వడ్డేర ఓబన్న జీవిత చరిత్ర పొందుబర్చాలని వడ్డే వెంకట ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వడ్డేర కులస్తుందరూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని ఐకమత్యంతో వడ్డేర హక్కులనుసాధించుకుందామని వడ్డే వెంకట్ పిలుపు నిచ్చారు. రొద్దం మండలం వడ్డేర సంఘం నాయకులు సానిపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ వడ్డేర్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కలియ తిరుగుతూ వడ్డేర్ల అభివృద్ధికై అలుపెరగని పోరాటం చేస్తున్న టిడిపి వడ్డేర సాధికర సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్ వడ్డేర్లకు అండగా నిలువాలని పేర్కొన్నారు. వడ్డేర కులస్తులకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి నిడిస్తున్న వడ్డే వెంకట్ నాయకత్వం బలపరుద్దామని పిలుపు నిచ్చారు. రొద్దం మండల వడ్డేర సంఘం ఆధ్వర్యంలో వడ్డే వెంకట్‌కు శాలువతో సత్కరించి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కర్యాక్రమంలో వడ్డేర సంఘం నాయకులు సిఫారం శ్రీనివాసులు, రాజు, గంగాధర్, కిష్టప్ప, శ్రీరాములు, అక్కులప్ప, రమేష్, సురేష్, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

**అగళి, జనవరి 16 ప్రభాతవార్త**

మండలపరిధిలోని ఉల్లెకెర తాండాకు చెందిన వ్యక్తి కర్ణాటక మద్యాన్ని అమ్ముతుండగా ఎస్సై లావాణ్య సిబ్బంది పట్టుకుని మద ్యం అమ్ముతున్న వ్యక్తి నుంచి 192 కర్ణాటకకు సంబంధించిన ఒరిజినల్ ఛాయిస్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తె లిపారు. మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగ ఆఎస్ఐ లావణ్య మాట్లాడుతూ.. మండలంలో అక్రమ మద్యం అమ్మే వారిపై అక్రమ ఇసుక రవాణా చేసే వారు, దొంగతనాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నార. అదే సమయంలో ఆన్‌లైన్‌గేమింగ్, మట్కా, పేకాట ఆడేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మాజీ మంత్రి రఘువీరారెడ్డిని కలసిన సామకోటి

**బుక్కటప్పంరూరల్, జనవరి 16, ప్రభాతవార్త**



మాజీ మంత్రి రఘువీరారెడ్డితో సామకోటి ఆదినారాయణ

మాజీ మంత్రి డా. రఘువీరారెడ్డిని శ్రీసత్యసాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సోమవారం మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. అనంతరం శ్రీనీలకంఠేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులపై ఆయనతో కొద్దిసేపు ముచ్చటించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా నాయకులు మడకశిర రంగనాథ్, బేకరీ నాయుడు, ఎస్సి నాయకులు చిన్నికృష్ణ, పుట్టపర్తి నియోజకవర్గ ఎస్సి సెల్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు సాయిప్రసాద్, బిసి నాయకులు సుధాకర్, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి



మహాసభల గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

**పుట్టపర్తిటౌన్, జనవరి 16, ప్రభాతవార్త**

సిఐటియు 17వ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం సిఐటియు కార్యాలయంలో మహాసభ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18వ తేది నుండి 22 వరకు ఐదురోజుల పాటు బెంగుళూరులో జరుగుతున్నాయన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నారని, భవిష్యత్తు కార్యాచరణపై తీర్మాణాలు చేయడం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడి దేశ సంపదను కార్పోరేటర్లకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నారని, ఇప్పటికే పలు ప్రభుత్వ రంగ సంస్థలను అదాని, అంబానీలకు ధార దత్తం చేస్తున్నాడని విమర్శించారు. రైల్వే లాంటి బలమైన ప్రభుత్వ రంగ సంస్థలను ధారదత్తం చేయాలని చూస్తున్నారని, తద్వారా కార్మికులను కష్టాలో నెడుతున్నారని అందుకే దేశవ్యాప్తంగా కార్మికుల పక్షాన పోరాటాలు చేయడానికి ఈ మహాసభలో చర్చించి తీర్మాణాలు చేపడుతుందన్నారు. కార్మిక వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జడ్పి శ్రీనివాసులు, కోశాధికారి సాంబశివ, నాయకులు లక్ష్మీనారాయణ, బాబావలి, రామకృష్ణ, గౌస్‌లాజం, పైపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి బార్ అసోసియేషన్ ఏకగ్రీవం



ఎన్నికైన నూతన బార్ అసోసియేషన్

**పుట్టపర్తిటౌన్, జనవరి 16, ప్రభాతవార్త**

పుట్టపర్తి బార్ అసోసియేషన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులు సమావేశమై అసోసియేషన్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కత్తి గంగిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నిలిమామి శ్రీనివాసులు, కార్యదర్శిగా అతావుర్ రహిమాన్, కోశాధికారిగా ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా లెక్కల యదుభూషన్, రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఇందిరా, వెంకటరమణప్ప, నాగేంద్రలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగమల్లేశ్వర్ రెడ్డి, రాజగోపాల్, చంద్రశేఖర్, మౌనిక, నాగార్జున, మహేష్, భారతి, తదితరులు పాల్గొన్నారు. ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ, విశ్రాంతి గదిలో మౌళిక సదుపాయాల కల్పనకు న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.

## భవనంపై నుంచి పడి బాలుడి మృతి

**మడకశిర టౌన్, జనవరి 16 ప్రభాతవార్త**



ఫణీంద్ర (ఫైల్‌ఫోటో)

మడకశిర పట్టణానికి చెందిన ఫణీంద్ర (12) భవనంపై నుంచి కాలుజారి కింద పడి బాలుడు మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనకు సంబంధజంచిన వివరాలు ఇలా ఉన్నాయి. మడకశిర పట్టణం శంకర్ నగర్‌లో నివాసం ఉన్న ఆకుల సిద్దేశ్‌కుమారుడు ఫణీంద్ర సంక్రాంతి పండుగ సందర్భంగా గాలి పటం ఎగురవేయడానికి ఇంటి భవనంపైకి వెళ్లి గాలిపటం ఎగుర వేయుచుండగా కాలుజారి కిందపడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో వెంటనే మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకుని వెళ్లగా బాలుడి పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన చికిత్స చికిత్స కోసం అనంతపురం లేక బెంగుళూరుకు తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో బాలుడి తల్లిదండ్రులు మెరుగైన చికిత్స కోసం బెంగుళూరులో గల ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకుని వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. మృతి చెందిన బాలుడు మండల పరిధిలోని ఆమిదాల గొంది ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువు తున్నట్లు తెలిసింది. బాలుడి తల్లిదండ్రులు మడకశిర పట్టణంలో చిన్న వ్యాపారం చేరుకుని జీవనం సాగిస్తూ ఉన్నారు. సిద్దేశ్‌కు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులుండగా అందులో మృతి చెందిన బాలుడు చిన్నవాడని తెలిపారు. బాలుడు మృతి చెందడంతో వారి కుటుంబ శోకసంద్రంలో మునిగిపోయింది.

## పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం



గురువులను సన్మానిస్తున్న దృశ్యం

**బెలుగుప్ప, జనవరి 16 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో వెంకటాద్రి పల్లి గ్రామంలో 15/1/2023న ఉన్నత పాఠశాలలో పూర్వపు విద్యార్థుల మహా సమ్మేళనం నిర్వహించారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ప్రధనోపాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. 1960 సంవత్సరంకు సంబంధించిన పాత గురువులు, విద్యార్థులు ఆ నాటి మధుర స్మృతులతో ఒకరికొకరు తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆవులన్న గ్రామానికి చెందిన రిటైర్డ్ హిందీ పండింట్ శ్రీరాములు, మోదపల్లి రమేష్, రామకృష్ణల ఆర్థిక సహాయంతో ఈ మహా సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. వచ్చిన గురువులు లక్ష్మయ్య, కమలనాథుడు, శ్రీనివాసులు, శాలువాతో సన్మానించి, వెంకటేషులు, హిందీ శ్రీరాములును ఘనంగా సన్మానించారు. వెంకటాద్రిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విందును ఏర్పాటు చేసుకున్నారు.

## బిందు తుంపర సేద్యంతో అధిక దిగుబడులను పెంపొందించుకోవచ్చు : పిడి సుదర్శన్

**సత్యసాయి జిల్లా (వైద్యం), జనవరి 16, ప్రభాతవార్త**



పి.డి.సుదర్శన్

బిందు, తుంపర సేద్యంతో అధిక దిగుబడిన పెంపొందించుకోవచ్చని జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్ పేర్కొన్నారు. ప్రస్తుతం అధికపాటి వర్షాలతో నీరు సమృద్ధిగా ఉండడంతో పంటలు పండినప్పటికీ సకాలంలో కాకుండా నేటి వాతావరణ సమతూల్యత లోపంతో అకాల వర్షాలకు సమయానికి వర్షాలు రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలలో ఒకటైనటువంటి బిందు తుంపర సేద్యంతో అధిక దిగుబడులు సాధిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధిని పెంపొందించేందుకు శ్రీ సత్యసాయి జిల్లాలోని 10,500 హెక్టార్లకు ప్రభుత్వం అనుమతులు ఇస్తూ బిందు, తుంపర సేద్యం పరికరాలను 26 కంపెనీలను అనుసంధానం చేసుకోగా 23 కంపెనీలు డ్రిప్ పరికరాలనుసరఫరా చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అందులో బిందు సేద్యం క్రింద 29,404 మంది రైతులు 37,493 హెక్టార్లకు గాను రిజిస్ట్రేషన్ చేసుకోగా, 5069 మంది రైతులకు 4,002 హెక్టార్లకు కలెక్టర్ అప్రైవల్ పొందగా, 3,438 మంది రైతులకు మెటీరియల్ సరఫరా చేసినట్లు, తుంపర సేద్యంలో 6,691 మంది రైతులకు గాను 7,998 హెక్టార్లకు రిజిస్ట్రేషన్ కాగా, ఇందులో 2,155 మంది రైతులకు 2,479 హెక్టార్లకు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులుఒ 1,705 మంది రైతులకు 1969 హెక్టార్లకుగాను తుంపర పరికరాలను అందిచినట్లు ఆయన తెలియజేశారు. ఈ ప్రక్రియ 2022-23 ఆర్థిక సంవత్సరం ఆఖరు వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రతి ఆర్‌బికెలలోని విహెచ్‌ఎ, విఎఎ, విఎస్ఎల ద్వారా కొనసాగుతుందని ఆయన తెలియజేశారు. ఇందులో హార్టికల్చర్ ఆఫీసర్ పుట్టపర్తి డివిజన్‌కుగాను సుదర్శన్, ధర్మవరం బత్తలపల్లి, తాడిమర్రి ముదిగుబ్బ, కనగానపల్లి, చిగిచెర్ల మండలాలకు అమరేశ్వరీ, మడకశిర, అగళి, అమరాపురం,రోళ్ళ, గుడిబండ, హిందూపురం, పరిగి, లేపాక్షి, చిలమత్తూరు చిన్న రెడ్డయ్య, కదిరి, తలుపుల, ఎన్‌పి కుంట, గాండ్లపెంట, గోరంట్ల,సోమందేపల్లిలకు నవీన్‌కుమార్, పుట్టపర్తి, కొత్తచెరువు, నల్లమాడ, బుక్కపట్నం, నల్లచెరువు, అమడగూరు తనకల్లు, ఓడిసి, పెనుకొండ, రొద్దం,రామగిరి, సికె.పల్లికి రాంప్రసాద్, హర్టికల్చర్ ఆఫీసర్‌గా, కదిరి, ముదిగుబ్బ, తలుపుల, నంబులపూలకుంట, గాండ్లపెంట, నల్లచెరువు,తనకల్లు, అమడగూరు, నల్లమాడ, ఓబుళదేవర చెరువులకు వై.చంద్రశేఖర్ రెడ్డి ఎంఐఎఓగా, మడకశిర రొద్దం, హిందూపురం, చిలమత్తూరు, పరిగి, లేపాక్షి, గుడిబండ, రోళ్ళ, అమడగూరు, అగళి మండలాలకు జి.ఎన్.నరసింహప్ప, ధర్మవరంబత్తలపల్లి, తాడిమర్రి మండలాలకు జె.శివశంకర్, పెనుకొండ, సోమందేపల్లి, బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి,గోరంట్ల మండలాలకు ఇ.చెన్నకేశప్ప, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి, మండలాలకు ఎం.వి.రవిశేఖర్‌లు ఎంఐఎఓలుగా వ్యవహరిస్తారన్నారు. రైతులకు సంబంధించిన ఎటువంటి సమాచారం కావాలన్నా వారిని సంప్రదించాలన్నారు. ఈ ప్రక్రియ బిందు సేద్యానికి సంబంధించి 1 నుండి 5 ఎకరాల లోపు గల రైతులకు 90 శాతం, 5 నుండి 10 ఎకరాలు కగిలిన రైతులకు 70 శాతం, తుంపర సేద్యానికి సంబంధించి 01 నుండి 05 ఎకరాలకు భూమి కలిగిన రైతులకు 55 శాతం, 5 నుండి 12.5 ఎకరాల వరకు కలిగినటువంటి రైతులకు 45 శాతం, బావి, బోరు సౌకర్యం అర్హత కలిగిన ప్రతి రైతుకు నాణ్యమైన ఐఎస్ఐ ముద్ర కలిగిన, ప్రభుత్వంచే ఆమోదించబడిన బిందు, తుంపర పరికారాలను అందచబడునని ఆయన తెలియజేశారు. ఏదైనా కంపెనీ పరికరాలను సరిఫరా చేయని ఎడలా అటువంటి కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

## రైలు ఢీకొన్న ప్రమాదంలో 53గొర్రెలు మృతి

**- రూ. 8లక్షలు నష్టం, లబోదిబోమన్న గొర్రెల యజమానులు**

**బత్తలపల్లి, జనవరి 16 ప్రభాతవార్త**



రైలు పట్టాల పక్కన మృతిచెందిన గొర్రెలు



మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామం వద్ద ప్రమాదవశాత్తు రైలు కింద గొర్రెలు పడగా 53 గొర్రెలు మృతిచెందగా, రూ. 8లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు గ్రొరెల యజమానులు లబోదిబోమన్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు డి.,చెర్లోపల్లి గ్రామానికి చెందిన సుధా ప్రసాదు, చెడిపోతుల నారాయణప్పలు రూ. 6లక్షలు ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పుజేసి 60 గొర్రెలను కొనుగోలు చేశారు. వాటిని సంరక్షించుకుంటూ, అమ్ముకుంటూ జీవనం చేస్తున్నారు. ఆ క్రమంలోనే ఆదివారం రోజున గొర్రెలను మేపులకు తోలుకుని పోయారు. రైలుపట్టాల పక్కన మేపులు మేస్తున్న గొర్రెలు రైలు కూతకు బెదిరిపోయి రైలు పట్టాలపైకి వచ్చాయి. ధర్మవరం నుండి తిరుపతికి వెళ్లే రైలు పట్టాలపైన వున్న గొర్రెలపై పోవడంతో 53గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. మృతిచెందిన గొర్రెలను చూడగానే గొర్రెల యజమానులు బోరున విలపించారు. మృతిచెందిన గొర్రెలను సమీప గ్రామాల వారు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వైకాపా నేతలు ముసలప్ప, నారాయణస్వామిలు బాధితులను పరామర్శించారు.

## గుడిబండ ఎస్ఐగా మునిప్రతాప్

**గుడిబండ, జనవరి 16 ప్రభాతవార్త**



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ మునిప్రతాప్

గుడిబండ నూతన ఎస్ఐగా మునిపత్రాప్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో అసాంఘీక కార్యకలాపాలను అరికట్టడానికి, శాంతి భద్రతలు కాపాడటానికి కృషి చేస్తానని అందుకు మండల ప్రజలు సహకరించాలని కోరారు. తదనంతరం గుడి సర్పంచు కరుణాకర్‌గౌడ్, మాజీ సర్పంచులు ఈరలక్కప్ప, హుళిరాజు, కరియన్న, విఆర్ఎ నరసింహమూర్తి, హనుమంతరాయుడు తదితర వైకాపా నాయకులు కలిసి పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## వేర్వేరు ఘటనల్లో ముగ్గురు మృతి

**గుత్తి, జనవరి 16 ప్రభాతవార్త**

గుత్తి మండలంలో వేరు వేరు సంఘటనలలో ముగ్గురు మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన రంగస్వామి క్రిమి సంహీరక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదే విధంగా బసినేపల్లి గ్రామంలో ఫాతిమా అనే మహిళ అనారోగ్య కారణంగా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఎర్రగుడి గ్రామంలో సులోచనమ్మ అనారోగ్య కారణంతో బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పరీక్షాకేంద్రం తనిఖీ చేసిన డిఎస్పీ

**గుత్తి, జనవరి 16 ప్రభాతవార్త**

గుత్తి శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలను సోమవారం గుంతకల్ డిఎస్పీ నర్సింగప్ప తనిఖీ చేశారు. ఈ నెల 22న పోలీసు అభ్యర్థుల రాత పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట్రామిరెడ్డి తదితరుల పాల్గొన్నారు.

03ATP16_03ATP16.qxd 16-01-2023 PM 10:49 Page 1



# నేడు తెప్పోత్సవంను జయప్రదం చేయండి - సర్పంచ్ స్వర్ణలత

నల్లచెరువు, జనవరి 16, ప్రభాతవార్త:
మండల పరిధిలోని పంతుల చెరువు గ్రామ పంచాయతీ లోని పురాతన కట్టడాలతో నిర్మించిన నల్లచెరువు మండలంలోని అతి పెద్దదైన పంతుల చెరువు మ ండలంలోనే అతి పెద్దది. పం తుల చెరువుకు 19 సంవత్స రాల తర్వాత పంతులచెరువు కట్ట శ్రీ గంగమ్మ తెప్ప మహో త్సవం కార్యక్రమం నేడు రంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం తెప్పపనులను మండల నాయకులు పరిశీలించారు. పలువురు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సంప్రదాయబద్ధంగా గ్రామంలోని అందరి సహకారంతో నిర్వస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ము ఖ్య అతిథిగా హాజరవడం జరుగుతుంది. మండలంలోని గ్రామ ప్రజలు నాయకులు, అధికారులు, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం ఎస్సై వర లక్ష్మి తెపో ్ర త్సవ కార్యక్రమానికి ఎలాంటి సంఘట నలు జరగకుండా ముందస్తు జాగ్ర త్తలు ఏర్పాటుకు పరిశీలన చేశారు. ఎంపిపి రమణారెడ్డి, జెడ్పి టిసి అనిత విశ్వనాథ్‌రెడ్డి, సర్పంచ్ స్వర్ణలత, వైస్ ఎంపిపి నారాయణ స్వామి, జిల్లా కార్యదర్శి లక్ష్మీప తీయాదవ్, సింగిల్ విండో అధ్యక్షులు జయ చంద్రారెడ్డి, కరీం, సర్పంచ్‌లు సమీవుల్లా, రమణారెడ్డి, నీరుకట్టు దారులు టి.ఆం జినేయులు, ఆయక ట్టుదారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


తెప్పోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మండల నాయకులు

# ఏ.తిమ్మాపురంలో ముగ్గుల పోటీలు


ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు, చిన్నారులు


బహుమతులు అందచేస్తున్న దృశ్యం


సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు

యాడికి, జనవరి 16 ప్రభాతవార్త
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని ఏ.తిమ్మాపురం గ్రామంలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఆది, సోమవారాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గు ల పోటీల్లో మహిళలు, చిన్నా రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా యాడికి మే ఐ హెల్ప్ యు గౌరవాధ్యక్షులు ధృవ నారాయణ, లయన్స్‌క్లబ్ అమిలినేని కులశేఖర్, మే ఐ హెల్ప్ యు అధ్యక్షులు బాలకృష్ణ, కార్యదర్శి ఆలూరు చంద్రశేఖర్‌రెడ్డి, సిద్ధవటం తిరుమల రెడ్డిలు వ్యవహరించారు. మకర సంక్రాంతి పండుగ విశేషాలు చాటు తూ అందంగా రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం గ్రామ పెద్దలు పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఇలాంటి పర్వదినాల్లో మన సంస్కృతి, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ గ్రామస్తులందరినీ ఉత్సాహ పరచాలని యువతను ఉద్దేశించి కొనియాడారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి మొదటి బహుమతిగా పట్టుచీర, ద్వితీయ బహుమతిగా చీరను అం దచేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మే ఐ హెల్ప్ యు సంస్థ సభ్యులు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రమేష్ ఉగ్గం, సురేష్ పసుల, వేణు ఉగ్గం, పరదేశి రామ్మూర్తి, ప్రభాకర్‌రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందెం శిబిరాలపై పోలీసులు మెరుపుదాడులు

## - 8 కోడిపుంజులు, రూ.3 వేలు స్వాధీనం


కోడిపందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్న దృశ్యం

అమడగూరు, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని హరిపురం పుట్టగోసు లపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న కోడిపందెం శిబిరాలపై సోమవారం ఎస్ఐ వెంకట నారాయణ సిబ్బందితో కలిసి మెరుపుదాడులు నిర్వహించారు. కోడిపందేలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడులు జరిపి 10 మంది కోడిపం దెంరాయుళ్లతో పాటు నిర్వాహ కులను, 8 కోడిపుంజులు, 3 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్న ట్లు ఎస్ఐ తెలిపారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరుప రిచినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, సిబ్బంది రమేష్, చంద్రహాస్, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డిచే ఇంటింటి పట్టాల వితరణ


లబ్ధిదారుల ఇంటి వద్ద పట్టాల వితరణ చేస్తున్న ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి

బళ్లారి, జనవరి16, ప్రభాతవార్త ; నగరంలోని ఆంధ్రాళ్ ప్రాంతంలో అక్రమసక్రమ యోజన కింద లబ్ధిదారులకు వారి ఇళ్ల వద్దే పట్టాలు అందజేసే కార్యక్రమానికి ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంవారు లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తామని, లబ్ధిదారులను గుర్తించి మొండిచేయి చూపారని, తమ బీజేపీ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పట్టాలు అందజేస్తున్నామని, మోసం చేసే కాంగ్రెస్ గురించి ఇప్పటికైనా ప్రజలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.
సంవత్సరాల తరబడి గుడిసెలు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న బాధితులకు ఇళ్లకు సంబంధించి పక్కా పట్టాలు లేనందున ప్రభుత్వ సౌలభ్యాలు పొందేందుకు వీలు లేకుండా పోయిందని, అయితే తమ బీజేపీ ప్రభుత్వం స్పందించి పక్కాగా పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ పట్టాల ద్వారా గుడిసెలు నిర్మించుకున్న వారికి మురికివాడల అభివృద్ధి మండలి నుంచి ఆర్‌సీసీ రూఫ్‌తో పక్కా ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. చెప్పినట్లుగా నడుచుకునే ధ్యేయం తనదని తెలిపిన ఆయన, గత ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిల్‌లాడ్ పట్టాలు వితరణ చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి మొండిచేయి చూపారని, ప్రస్తుతం నగరంలో 12 వేల మందికి పైగా కుటుంబాలకు వారు నివసించే గుడిసెలు, చిన్నపాటి ఇళ్లకు హక్కు పత్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంలో స్థానిక ప్రజలు, కార్పొరేటర్ శ్రీనివాస్‌మోత్కర్, బీజేపీ మీడియా ఇన్‌చార్జి రాజీవ్‌తొగరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీగోదా రంగనాథస్వామి కళ్యాణం


శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామికి కల్యాణోత్సవం నిర్వహించిన దృశ్యం


హాజరైన భక్తులు

తాడిపత్రిరూరల్, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి, శ్రీరంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని సంక్రాంతి పండుగ సందర్భంగా ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు శ్రీగోదా దేవి, శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహా లను ప్రత్యేకంగా అలంకరించి సా ్వమి వారికి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా వేదమంత్రాల నడుమ నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాన్ని ఓగేటి రంగస్వామి, ఓగేటి రవిచం ద్రకుమార్, ఓగేటి రాజేందర్‌లు చేయించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణోత్సవాన్ని వీక్షించారు. కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులకు అన్నదాన కార ్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ధనుర్మాసం సందర్భంగా నెలరోజుల పాటు బొందలదిన్నెకు చెందిన కోటా రంగనాథరెడ్డి హాజరైన భక్తు లకు అన్నదాన కార ్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, కమిటి సభ్యులు గోపాల్‌రెడ్డి, అర్చకులు, సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం తదితరులు పాల్గొన్నారు.

# బిల్వపుష్ప అలంకారంలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు


శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం


శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 16 ప్రభాతవార్త
పట్టణంలోని పురాతన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి సోమ వారం బిల్వ పుష్ప అలంకా రంలో భక్తులకు దర్శ నమి చ్చారు. కనుమ పురస్కరిం చుకుని ఉదయం స్వామి వారికి అర్చకులు మహేష్‌శర్మ, రవి శర్మ, గంగాధర్ శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని బిల్వపుష్ప అలంకారంలో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మ వారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతా రామలక్ష్మణ ఆంజ నేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖ ర్‌శర్మ, నందు స్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరు కుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# బళ్లారిలో 18న బాలగంగాధర్ తిలక్ గ్రంథం విడుదల



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రచయిత కోలాచలం వెంకటనాగ్

బళ్లారి, జనవరి16, ప్రభాతవార్త ; దేశ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు లోక్యమాన్య బాలగంగాధర్ తిలక్ 1905లో బళ్లారికి వచ్చిన సందర్భంలో దేశ స్వాతంత్ర్యం గురించి, జాతీయత గురించి పేట్రియాట్రిజం గురించి ప్రసంగం చేసిన అంశాలపై గ్రంథస్థం చేసి లోక్యమాన్యతిలక్ హిస్టారిక్ స్పీచ్ పేరిట పుస్తకాన్ని ఈనెల 18వ తేదీన సాయంత్రం 6 గంటలకు బీడీఏఏ సభాభవనంలో విడుదల చేస్తున్నట్లు రచయిత కోలాచలం వెంకటనాగ్ తెలిపారు. సోమవారంనాడు పత్రికాభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన బాలగంగాధర్‌తిలక్‌ను మొదటిసరాగా బళ్లారికి చెందిన కోలాచలం వెంకటరావు తాను నగరంలో నిర్మించిన వాణివిలాస్ నాటక పాఠశాల ప్రారంభోత్సవానికి ఆహ్వానించారని, అప్పుడు బాలగంగాధర్‌తిలక్ చేసిన ప్రసంగం వివరాలు సేకరించి ఈ పుస్తకాన్ని రచించినట్లు పేర్కొన్నారు. విలువైన సమాచారం గల ఈ పుస్తకం నేటి తరానికి, భావితరాలకు ఎంతో ఉపయుక్తమవుతుందని తెలిపారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థస్వామిజీ ఈనెల 18న జరిగే కార్యక్రమంలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని, కార్యక్రమంలో వి.ఎస్.కె.యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ సిద్ధుఅలగూరు, జిల్లాధికారి పవన్‌కుమార్‌మాలపాటి, రచయిత బాబుకృష్ణమూర్తి, భారతీయమజ్దూర్ సంఘం సురేంద్రన్, పబ్లిషర్స్,
కోలాచలం విశ్వప్రకాష్, డా.రామరాజ్, సురేష్, రఘునందన్, చంద్రిక, శ్రీనాథ్‌జోషీలు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ విజేత రాయలచెరువు జట్టు



శంకర్, శేషులకు షీల్డులు ప్రదానం చేస్తున్న దృశ్యం

యాడికి, జనవరి 16 ప్రభాతవార్త
స్వామివివేకానంద జయంతి, సంక్రాంతి పర్వదినాన్ని పురస్క రించుకుని తాడిపత్రి పట్టణంలో నిర్వహించిన నియోజకవర్గం ష టిల్ బ్యాడ్మింటన్ టోర్న మెం ట్‌లో మండలంలోని రాయల చెరువు గ్రామానికి చెందిన మాదాల శంకర్, శేషానందరెడ్డి జట్టు విజయకేతనం ఎగురవేసింది. నియోజకవర్గం వ్యాప్తంగా దాదాపు 20 జట్లు పాల్గొనగా అందులో శంకర్, శేషు జట్టు సెమీస్‌లో విజయబావుటా ఎగుర వేసింది. ఫైనల్‌లో గట్టి పోటీ ఇచ్చి ద్వితీయ బహు మతి కైవశం చేసుకుంది. స్వామివివేకానంద షటిల్ టోర్నమెంట్‌లో శంకర్, శేషులకు ప్రత్యేక షీల్డులతో పాటు నగదును నిర్వాహకులు అందచేశారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం


భోజనం చేస్తున్న దృశ్యం

యాడికి, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని కమలపాడు రోడ్డులోని అగాపే అనాథాశ్రమం, వృద్ధాశ్రమంలో సోమవారం చందన గ్రామానికి చెందిన మాజీ స్టోర్ డీలర్ లక్ష్మినా రాయణ 8వ వర్ ధంతిని పురస్కరించుకుని కుమారుడు నాగరాజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు బత్తుల ప్రసాద్ తెలిపారు. ఈ కార ్యక్రమంలో నాగరాజుతో పాటు అతని కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## వ్యక్తి అరెస్ట్ - 94 మద్యం బాటిళ్లు స్వాధీనం

పుట్లూరు, జనవరి 16 ప్రభాతవార్త
మండలంలోని బాలాపురం క్రాస్ వద్ద యల్లనూరు మండలం తిమ్మంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డి అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపారు. అక్రమంగా మద్యం తరలిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి రాజశేఖర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి ఆంధ్రాకు చెందిన 94 మద్యం బాటిళ్లతో పాటు మోటర్‌సైకిల్ స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# మహిళల హక్కుల, డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 1న ప్రతిఘటన

## - అకిలభారత మహిళా సాంస్కృతిక సంఘం డిమాండ్

బళ్లారి, జనవరి16, ప్రభాతవార్త ; రాష్ట్రంలో మహిళల హక్కులు, డిమాండ్ల సాధనకై మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలకు నిరసనగా ఫిబ్రవరి 1న బెంగళూరులో రాష్ట్రస్థాయి మహిళల ప్రతిఘటన చేపట్టినట్లు అకిలభారత మహిళా సాంస్కృతిక సంఘం (ఏఐఎంఎస్ఎస్) రాష్ట్ర కార్యదర్శి శోభ తెలిపారు. బళ్లారిలో సోమవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆమె మహిళలపై జరుగుతున్న అనేక దౌర్జన్యం కేసుల్లో రాజకీయ ప్రభావంతో బాధితులకు న్యాయం జరగడంలేదని, మహిళల హక్కుల కోసం మహిళల సంరక్షణ కోసం తాము ఈ ప్రతిఘటన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మద్యం కొనుగోలుదారుల వయస్సును 18 సంవత్సరాలకు కుదించడం సమాజాన్ని మరింత అధోగతికి తీసుకెళ్లే ప్రయత్నమేనని ఆరోపించారు. తమ ప్రతిఘటనలో మహిళలకు భద్రత కల్పించాలని, మహిళలపై దాడులకు పాల్పడిన నిందితులకు శిక్ష విధించాలని, అశ్లీల సినిమాలు, సాహిత్యం, ప్రకటనలను నిషేధించి అశ్లీల వెబ్‌సైట్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు.
విద్య, ఆరోగ్యం, ప్రయివేటీకరణను నియంత్రించాలని, నిత్యావసర ధరల పెంపును తగ్గించాలని డిమాండ్ చేశారు. మహిళలు, పిల్లల్లో అపౌష్టికత నివారించేందుకు తగు చర్యలు చేపట్టాలని, మహిళలపై నమోదు అయిన క్రిమినల్ కేసులు త్వరితగతిన పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ప్రారంభించాలని తెలిపిన ఆమె ఆరోగ్య వ్యవస్థ, సౌకర్యాలను మెరుగుపరిచి ఆడ పిల్లలందరికీ విద్య, ఉద్యోగం తప్పనిసరి చేయాలని, విద్యాసంస్థల్లో కరాటే, జూడో తప్పనిసరి చేయాలని, టీం నౌకర్‌లకు కనీసం రూ.25 వేలు వేతనం నిర్ణయించాలని, మహిళలు, పిల్లల అక్రమ రవాణా నియంత్రించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో ఏఐఎంఎస్ఎస్ జిల్లాశాఖ అధ్యక్షురాలు ఈశ్వరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ఏఐఎంఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి శోభ

# తిరుమలాపురంలో క్రికెట్ పోటీలు


ట్రోఫీ అందచేస్తున్న సర్పంచు రామాంజులరెడ్డి

యల్లనూరు, జనవరి 16 ప్రభాతవార్త
సంక్రాంతి పండుగను పురస్క రించుకుని మండలంలోని తిరుమలాపురంలో సర్పంచు రామాంజు లరెడ్డి, గ్రామస్తుల ఆధ్వర్యంలో టిపిఎల్ ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు నాలుగు రోజుల పాటు జరిగాయి. మొత్తం నాలుగు జట్లు పాల్గొన్నాయి. బుర్జు బ్లాస్టర్, రాయల్స్ లెవన్, మైటివారియర్స్, జైన్స్ అప్టిమంపి జట్లు తలబడ్డాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మైటి వారియర్స్, రాయల్స్ లెవన్ జట్లు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన మైటివారియర్స్ జట్టు 16 ఓవర్లలో 153 పరుగులు చేయగా తరువాత బ్యా టింగ్‌కు దిగిన రాయల్స్ లెవన్ జట్టు 15.2 ఓవర్లలో 157 పరుగులు చేసి విజయం సాధించింది. గెలుపొందిన జట్టుకు సర్పంచు రామాంజులరెడ్డి చేతుల మీదుగా కప్ అందచేశారు. ఈ టోర్నమెంట్‌ను, గ్రామస్తులు, మహిళలు వీక్షించారు.

# కనుమ పండుగ సందర్భంగా నందీశ్వరునికి అభిషేకాలు


నందీశ్వరునికి పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 16 ప్రభాతవార్త
కనుమ పండుగ సందర్భంగా పట్టణంలోని శ్రీబుగ్గరామ లింగేశ్వ రస్వామి ఆలయంలోని నందీశ్వం ^నికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా పరమేశ్వరుని వాహనమైన నందీ శ్వరునికి అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలు, పుష్పాలతో ప్రత్యే కంగా అలంకరించారు. అదేవిధంగా గోమాతకు విశేషపూజలు నిర్వహి ంచారు. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పివిఎస్ ఆంజనేయులు, సభ్యులు రమేష్, అంబటి రాఘవేంద్రారెడ్డి, చందు, అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, శంకరయ్యశర ్మ, తదితరులు పాల్గొన్నారు.

04ATP16_04ATP16.qxd 16-01-2023 PM 10:23 Page 1



# షాపులలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

అనంతపురం క్రైం, జనవరి 16 ప్రభాతవార్త

రాత్రి సమయంలో తాళము వేసి ఉన్న షాపుల షట్టర్ తాళంను ఇనుప రాడ్డుతో పగలగొట్టి దొంగతనాలకు పాల్పడే నింధితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇతని వద్ద నుంచి 6,12,800 లక్షల విలువ చేసే 2 కార్లు, ఎలక్ట్రికల్ ప్రొజెక్టర్స్, షౌండ్ స్పీకర్స్, కంప్యూటర్స్ పార్ట్ ్స, నగదు రూ.17000 స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్టు అయిన నింధితుడి వివరాలు :** కరటూరి సాయి సూర్య తేజ, వయస్సు 21 సంవత్సరాలు తండ్రి వెంకట శ్రీనివాసులు, అంకంపల్లి గ్రామం, ఆత్రేయపురం మండలం, కోనసీ జిల్లా.

**నేపథ్యం :** ఇతను స్పిన్నింగ్ మిల్‌లో కూలీ పనులు చేసేవాడని, చిన్నప్పటి నుంచి కార్లు నడపడం అంటే ఇష్టాము ఉండి చిన్నతనములోనే కారు నడపడం నేర్చుకుని, జల్సాలకి అలవాటు పడి, కూలీ పనుల వలన వచ్చే డబ్బులు జల్సాలకి, కారును కొనుక్కొని సరిపోవు అని, ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించి, సొంతంగా కారు కొనుక్కొని సరిపోవు అని ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించి, సొంతంగా కారు కొనుక్కోవాలి అనుకొని దొంగతనాలు చేయాలి అని నిర్ణయించుకుని రాత్రి సమయంలో తాళము వేసి వున్న షాపుల్లో దొంగతనము చేస్తే ఎవరికి దొరకను అని నిర్ణయించుకుని ఈ క్రమంలో ఇంతకు ముందు గుంటూరు, నెల్లూరు ఈస్ట్ గోదావరి, రాజమండ్రి, వెస్ట్ గోదావరి, తిరుపతి రావులపాళెం, ఆలమూరు, కొత్తపేట, ఏలూరు, విశాఖపట్నం, రాజమండ్రి పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 25 దొంగత నాలు చేసి, ఆ కేసులో అరెస్టు అయి మైనర్ అయినందున జువెనల్ హోంకు పోయి వచ్చాడు. అయినా ఇతనిలో మార్పు రాలేదు. జువెనల్ హోం నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా రాత్రి సమయంలో తాళము వేసి ఉన్న షాపుల షట్టర్ తాళంను ఇనుప రాడ్డుతో పగులగొట్టి దొంగతనాలు మొదలు పెట్టాడు. అదే విధంగా రాజనగరం పిఎస్, రాజమండ్రి అర్బన్ పిఎస్, కావలి 2 టౌన్ పిఎస్, ఒంగోల్ తాలూకా పిఎస్, నింద్ర పిఎస్, అనంతపురం 4టౌన్ పిఎస్, అనంతపురం 3 టౌన్ పిఎస్, కర్నూలు 3 టౌన్ పిఎస్, కర్నూల్ 4 టౌన్ పోలీసు స్టేషన్‌ల పరిధిలో మొత్తం 11 దొంగతనాలకు పాల్పడ్డాడు.

**అరెస్టు వివరాలు :** అనంతపురం జిల్లా ఎస్‌పి డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు సిసిఎస్ డి ఎస్‌పి మహబూబ్ బాషా పర్యవేక్షణలో స్థానిక త్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు, సిబ్బంది ఎస్ఐ వలి బాషా, ఎఎస్ఐ చౌదరి, హెచ్‌సిఎస్‌శ్రీధర్, శివ య్య పిసిఎస్ రంజిత్, శ్రీను, రమణ,మారుతి, నరేష్, రాజ శేఖర్, సిసిఎస్ సిబ్బంది ఎస్ఐ వెంకటేశ్వర్లు, హెచ్‌సిఎస్ ఫరూఖ్, శ్రీధర్ ఫణి, శ్రీనివాసులు, బృందంగా ఏర్పడి ఇతనిని అనంతపురం పట్టణంలో పిటిసి ముందర నిర్మాణంలో ఉన్నబ్రిడ్జి వద్ద అరెస్టు చేశారు.



స్వాధీనం చేసుకున్న వస్తువులు

**స్వాధీనం చేసుకున్నవి :** .రెండు కార్లు (మారుతి రిట్జ్‌కారు, మారుతి స్విఫ్ట్ డిజాయిర్ కార్), పానసోనిక్ ఇంపాక్ట్ లేసర్ టెక్నాలజీ ప్రొజెక్టర్, రూ.17000 నగదు, మైక్రో అమైద్ సిస్టమ్, సోనీ స్పీకర్, జెబిఎల్ స్పీకర్, సోనీ 1300 వాట్స్ ఊఫర్స్, సోనీ 1800 వాట్స్ ఊఫర్స్, జెబిఎం ఆంప్లిఫైర్, డివిఆర్ 16 కెమెరా హార్డ్ డిస్క్.

**ఇతనిపై ఉన్న కేసుల వివరాలు :** సిఆర్ నెం.747/2020 యు/ఎస్ 461,380 ఐపిసి ఆఫ్ రాజనగరం పిఎస్, సిఆర్ నెం.733/2020 యు/ఎస్ 461,380ఐపిసి ఆఫ్ బొమ్మూరు పిఎస్ ఆఫ్ రాజమండ్రి అర్బన్ పిఎస్, సిఆర్ నెం.111/2022 యు/ఎస్ 457-380 ఐపిసి ఆఫ్ కావలి 2 టౌన్ పిఎస్, సిఆర్ నెం.660/2022 యు /ఎస్ 457-380 ఐపిసి ఆఫ్ ఒంగోలు తాలూకా పిఎస్, సిఆర్ నెం.149/2022యు/ఎస్ 457-380 ఐపిసి ఆఫ్ నింద్ర పిఎస్ ఆఫ్ చిత్తూరు డిస్టిక్ట్, సిఆర్ నెం.01/2023 యు/ఎస్ 457-380 ఐపిసి ఆఫ్ అనంతపురం 4 టౌన్ పిఎస్, సిఆర్ నెం.03/2023 యు/ఎస్ 456-380 ఐపిసి ఆఫ్ అనంతపురం టౌన్3 టౌన్ పిఎస్, సిఆర్ 12/20 23 యు/ఎస్ 457-380 ఐపిసి ఆఫ్ అనంతపురం 3 టౌన్ పిఎస్, సిఆర్ 12/2023 యు/ఎస్ 457-380 ఐపిసి ఆఫ్ కర్నూలు 4 టౌన్ పిఎస్, సిఆర్ 13/2023 యు/ఎస్457-380 ఐపిసి ఆఫ్ కర్నూలు 3 టౌన్ పిఎస్.

## చెత్తకుప్పలో పడేసిన 10 రోజుల చిన్నారిని రక్షించిన పోలీసులు

అనంతపురం క్రైం, జనవరి 16 ప్రభాతవార్త

చెత్తకుప్పలో పడేసిన 10 రోజుల చిన్నారిని అనంతపురం టూ టౌన్ పోలీసులు సురక్షితం చేసిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల మేకు డయల్ 100 విభాగానికి ఉదయం 6 గంటల సమయంలో ఓ వ్యక్తి ఫోన్ చేసి స్థానిక తెలుగు తల్లి కూడలి సమీపంలో చెత్తకుప్పలో చిన్నారిని వదిలేసి వెళ్లారని సమాచారం పంపారు. వెంటనే డయల్100 విభాగం సిబ్బంది టూ టౌన్ పోలీసులకు సమాచారం పంపార. ఎస్సై జయరాం నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు హుటాహుటిన ఆ ప్రాంతానికి వెళ్లి సుమారు 10 రోజుల వయసు ఉన్న ఆ చిన్నారిని జిల్లా సర్వజన ఆసుపత్రికి తరలించారు. వైద్య సిబ్బందిచే సకాలంలో చికిత్స అందించి చిన్నారిని సురక్షితం చేశారు. అనంతరం ఐసిడిఎస్ విభాగానికి సమాచారం పంపారు. డయల్ 100 విభాగం సిబ్బందిని, ఎస్సై జయరాంనాయక్ బృందాన్ని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.



చిన్నారిని వైద్య చికిత్సలకు అందిస్తున్న దృశ్యం

## నల్లమ్మతల్లి జాతరకు ఆర్థిక సాయం

శింగనమల, జనవరి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో వెలిసిన నల్లమ్మతల్లి జాతరకు సోమవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 25వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా తరిమెల గ్రామ పంచాయితీ ఎస్సీ కాలనీకి చెందిన నల్లమ్మ గుడి కమిటీ వారు పెద్దమ్మ తల్లి దేవర కార్యక్రమానికి తన వంతుగా 25వేలు ఆర్థిక సాయం అందించానని గ్రామస్తుల సమక్షంలో సంతోషంగా జాతర జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సంజీవ, రమేష్‌రెడ్డి, గొరక శీన, కుమార్, పుల్లయ్య, గుడి పెద్దలు, పూజారి పెద్దన్న, పూజారి రాజు, ఎం. నల్లప్ప, కొట్టం నాగులు, ఎస్.నల్లప్ప, కుళ్లాయప్ప, దైవయత్నం, తప్పిడి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

## నల్లలమ్మ జాతరకు విరాళం అందించిన తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి



విరాళం అందజేస్తున్న వంశీ గో కుల్‌రెడ్డి

శింగనమల, జనవరి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామంలో వెలిసిన నల్లలమ్మతల్లి జాతరకు పెద్దమ్మ దేవత జాతరకు రూ.25వేలను సోమవారం తరి మెల వంశీగోకుళ్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ దేవతల అనుగ్రహం ప్రజలందరిపై ఉండా లని ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్పీ నరశింగప్ప



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎస్పీ నరశింగప్ప.

పామిడి, జనవరి 16 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప ఆదేశాల మేరకు గుంతకల్లు డిఎస్పీ నరశింగప్ప సోమవారం శ్రీ సరస్వతీ విద్యామందిర ంలోని కానిస్టేబుల్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 22న కానిస్టేబుల్ ఉద్యోగాలకు పరీక్ష జరుగుతున్న విషయం తెలిసిందే. ఈనేప ద్యంలో పట్టణంలో పర్యటించిన డిఎస్పీ నరశింగప్ప శ్రీ సరస్వతీ విద్యామందిరంలో ఏర్పాటైన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ చాంద్‌బాషా, పాఠశాల యాజమాన్యంతో సమీక్షించారు. కానిస్టేబుల్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షా కేంద్రం వద్ద ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని వారిని ఆదేశించారు.

## రూ.20వేలు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలం సిరిగారిపల్లి గ్రా మ వాసి రమేష్‌బాబు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండటంతో వైద్య ఖర్చులు నిమిత్తం గోనుగుంట్ల సూర్యనారాయణ తన కుటుంబ సభ్యులకు సిరిగారిపల్లి గ్రామ స్తుల సమక్షంలో 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

## వృద్ధాశ్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పుట్టిన రోజు వేడుకలు

### - సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

అనాధలు నిరుపేదల కష్టాలు తీర్చేం దుకు తామెప్పుడూ సిద్దమేనని సిపిఐ జిల్లా సహాయ కార్దయర్శి మల్లికార్జున పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు రామకృష్ణ పుట్టిన రోజు వేడుకలు సోమవారం అనాధ వృద్దుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున రూరల్ పరి ధి లోని ఆకుతోట పల్లి గ్రామంలో ఉన్న అమ్మఒడి అనాధాశ్రమంలో సుమారు 25 మంది వృద్దులకు భోజన సదుపాయాలు చేశారు. అంతకు ముందు వృ ద్దులను పరామర్శించి వారి అనారోగ్య పరిస్థితులు, కుటుంబ సభ్యుల వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ.. తమ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పుట్టిన రోజు వేడుకలను అనాధ వృ ద్దుల ఆశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనాధలు నిరుపే దల కష్టాలను తీర్చేందుకు తామె ప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు.

## తోపుదుర్తి గ్రామోత్సవానికి తరలి రండి

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

తోపుదుర్తి గ్రామంలో ఈ నెల 18న రగబోవు పెద్దమ్మ తల్లి ఊరుదేవర గ్రామోత్స వానికి నియో జక వర్గంలోని ప్రజలు, అభిమానులు, వైఎస్ ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఎ మ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కోరారు. 140 ఏళ్ల తర్వాత గ్రామంలో ఊరి దేవర జరుగుతో ంద న్నారు. తోపుదుర్తిలో జరిగే పండుగను ప్రతి ఒక్క రూ వారి ఇంటి పండుగలా భావి ంచి రావాలని తెలి యజేశారు. 18న పెద్ద ఎత్తున విందు ఉంటుంద న్నారు. తోపుదుర్తిలో జరగబోవు గ్రామోత్స వానికిప్రతి ఒక్కరూ ఇదే ఆహ్వానంగా భావించి, తరలి రావాలని పిలుపునిచ్చారు.



రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

## గుర్తు తెలియని వాహనం డీ వృద్దుడు మృతి

బుక్కరాయసముద్రం, జనవరి 16 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో బిక్షా టకం ఎత్తుకొని జీవనం సాగిస్తున్న ఓ వృదుడుని గుర్తుతెలియని వాహనం డీకొనడంతో వృద్దుడు మృతిచెందాడు. స్థానికులు పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.మృతుడు సోమవారం తెల్లవారుఝామున గాంధీనగర్‌లోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద రోడ్డు దాటుతుండగ గుర్తు తెలియని వాహనం డీకొనడంతో తలకు తీవ్రమైన గాయా లైయి రోడ్డు ప్రక్కన పడిఉండడంతో స్థానికులు గమనించి 108 వాహణంకు సమాచారం ఇవ్వడంతో గాయాలైన వృద్దుడుని అనంతపురం జనరల్ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.వృద్దుడి ఆచూకి తెలిసిన వారు బుక్కరాయసముద్రం ఎస్ఐ శివప్రసాద్‌ను సంప్రదించాలన్నారు.



మృతి చెందిన వృద్దుడు

## ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో అట్టహాసంగా కబడ్డీ పోటీలు

### - నగరంలో నేషనల్ స్టేడియం నిర్మించాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సిపిఐ అనుబంధం ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆర్ట్ ్స కళాశాల మైదానంలో జరిగిన ఈ పోటీలకు సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, ఎఐటియుసి జాతీయ సమితి సభ్యులు రాజారెడ్డి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువకులు విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు. ప్రపంచ స్థాయిలో భారతదేశం క్రీడల్లో అత్యున్నత స్థాయిలో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలను ప్రోత్సహించి సరిపడా నిధులు కేటాయిచాలని విద్యార్థులను యువకులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని విద్యార్థులు, యువ కులను దృష్టిలో ఉంచుకుని నగరంలో జాతీయ క్రీడా మైదానాన్ని నిర్మించాలన్నారు. అనంతరం కబడ్డీ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుళ్లాయిస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నగర కార్యదర్శిలు రమణయ్య మోహన్, ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శిలు రాము, ధ నుంజయ, సిపిఐ నగర కార్య వర్గ సభ్యులు సుందర్రాజు, మునాఫ్, రమేష్ పాల్గొన్నారు.



కబడ్డీ క్రీడాకారులతో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, సిపిఐ నాయకులు

## మూడు కోట్లు కుచ్చుటోపి

### - నమ్మించి మోసం.. పరారీలో ఫిజియోథెరపిస్టు కామిశెట్టి రఘువీర ప్రసాద్

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

వడ్డి పేరుతో మచ్చిక చేసుకుని నమ్మించిన ఓ ఘనుడు మూడు కోట్లు కుచ్చు టోపీ పెట్టి పరారీ అయ్యాడు. వివరాల్లోకి వెళితే.. స్థానిక శ్రీనివాస్‌నగర్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఫిజియోథెరఫీ కేంద్రాన్ని నిర్వహిస్తున్న ఫిజియోథెరపిస్టు రఘువీర ప్రసాద్ పలువురు నుంచి వడ్డీ రూపంలో మూడు కోట్ల మేర డబ్బులు తీసుకుని ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. తల్లి విశాంత్రి ఉపాధ్యాయురాలు కావడంతో సుదీర్ఘకాలంగా ఫిజియోథెరఫీ కేంద్రాన్ని నిర్వహించడంతో అక్కలు ప్రబుత్వ ఉద్యోగులు కావడంతో ఆకర్షితులైన పేషంట్లు, మిత్రులు అతనిని నమ్మి లక్షల రూపాయలు ఇచ్చారు. ఈ మొత్తాన్ని రియల్ ఎస్టేట్ రంగంలోనూ షేర్ మార్కెట్ రంగంలోనూ విచ్చల విడిగా ఖర్చు చేసినట్లు తమ వద్ద చిల్లి గవ్వ కూడా లేదని ప్రస్తుతం పరారీలో ఉన్న రఘువీరా ప్రసాద్ బాధజతులకు ఐపి నోటీసులు పంపినట్లు సమాచారం. అయితే బాధితులు, నమ్మించి మోసం చేశాడని ధర్మ వడ్డీ పేరుతో డబ్బులు ఇస్తే ఇలా తిరిగి ఐపి నోటీసులు పంపి తమను మానసిక వేదనకు గురి చేస్తున్నారని బాధజతులు వాపోతున్నారు. ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ తమకు న్యాయం చేయాలని తాము ఇచ్చిన డబ్బును తరిగి ఇప్పి ంచాలని బాధితులు ఆవేదన చెందుతున్నారు. చట్టంలోని లొసుగులను ఆసరా చేసు కుని ఇలాంటి చర్యలకు దిగుతున్న దుండగులపై కఠినమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరు తున్నారు. కాగా ప్రస్తుతం రఘువీర ప్రసాద్ తల్లి భార్య ఇద్దరు పిల్లతో కలిసి పరారీలో ఉన్నాడు.



ఫిజియోథెరఫిస్టు కామి శెట్టి రఘు వీరాప్రసాద్

## రాష్ట్ర రజక సాధికారిక కమిటీ ఉమ్మడి జిల్లాల అబ్జార్వర్ ఎంసి.పరమేశ్వర్‌కి ఘన సన్మానం

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర రజక సాధికారిక కమిటీ ఉమ్మడి జిల్లాల అబ్జార్వర్‌గా నియమింపబడ్డ ఎంసి.పరమేశ్వర్‌కి రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బుచ్చయ్య చౌదరి నివాసంలో సీనియర్ కార్యకర్తల మధ్య ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి అర్బన్ బ్యాంకు చైర్మన్ మురళీధర్ సీనియర్ నాయకులు అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ బోయ కృష్ణకుమార్ , మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, సీనియర్ నాయకులు సద్దల చెన్నప్ప డిష్ ప్రకాష్ రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ నాగభూషణం గౌడ్ మార్కెట్ శ్రీధర్ పిఎస్ రాజు, మదన్‌మోహన్, అనిల్ పి.నాయుడు, వడ్డే వెంకటేష్, వెంకటరాముడు సాకే శ్రీనివాసులు, వేణుగోపాల్‌నాయుడు వడ్డే వాణి లక్ష్మినాయనమ్మ చల్లా ఉమా తదితరులు పాల్గొన్నారు. పరమేష్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో తెలుగు దేశం పార్టీలో సీనియర్‌గా పని చేస్తున్న సందర్భ:లో రాష్ట్ర పార్టీ నాయకులు నన్ను గుర్తించి నాకు అవకాశ: కల్పించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తానని పరమేశ్వర తెలియజేశారు. వచ్చిన సందర్భంగా సీనియర్ నాయకులు గుర్తించి నన్ను సత్కరించినందుకు వారికి నేను కృతజ్ఞతలు చేస్తున్నాను.





ఎంసి పరమేశ్వర్‌ని సన్మానిస్తున్న దృశ్యాలు

## సంక్రాంతి పండుగ పర్వదినాన ఘనంగా రథోత్సవం

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

ధనుర్మాసం పురస్కరించుకుని డిసెంబర్ 16 నుంచి జనవరి 15 వరకు వైభవంగా తపోవనంలోని శివ శక్తి సాయి దేవాలయంలో కోదండరామ స్వామి భజన బృందం, సాయిట్రస్టు ఆధ్వర ంయలో ధనుర్మాస ఉత్స వాలను గనంగా నిర్వహించారు. ఈ నెల 8వ తారీఖున సాయిట్రస్టు ఆధ్వర్యంలో గోదారం గనాథస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. దేవాలయం ఆధ్వర్యంలో శ్రీరాములు నేతృత్వంలో నిన్న భారిగా రథోత్స వం నిర్వహించారు. ఈ రథయాత్ర సోమనాథ్ నగర్, తపోవనంలో దాదాపు 4 కిలోమీటర్ల వరకు రథయాత్ర సాగింది. గొట్లూరు, ఉరవకొండ మొదలగు అనేక గ్రామాల నుంచి భజన బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నెల రోజుల పాటు భజనల్లో పాల్గొన్న భజన బృందాలకు సేవాకర్తలకు బహుమతులు తీర్థ ప్రసాదాలను సాయి ట్రస్టు అధ్యక్షుడు విజయసాయి కుమార్ అందించారు. ఈ బహుమతులు కొరకు రుక్మిణి( విజయసాయికుమార్ మాతృమూర్తి)10వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం దాదాపు 500 మందికి అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీరాములు, దేవేంద్ర, కోదండ ౕరామస్వామి, రాపా ధనుంజయ, బ్రహ్మానందరెడ్డి, భజనమండలి బృందం, నారాయణ తదితరులు పాల్గొన్నారు.





రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యాలు

## వీరసింహారెడ్డి చిత్ర యూనిట్‌కి ఘన స్వాగతం

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

సంక్రాంతి విడుదలై విజయవంతంగా ప్రదర్శించబడుతున్న వీర సింహారెడ్డి చిత్ర యూనిట్‌కి అనంతపురం తపోవనం సర్కిల్‌లో సోమవారం మధ్యాహ్నం 5:30 గంటలకు ఘన స్వాగతం లభించింది. అభిమానులందరికీ ఆత్మీయ స్వాగతం పలికారు. డైరెక్టర్ మలినేని గోపిచంద్‌ని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జగన్, మదమంచి శ్రీనివాసులు, రాయల్ మురళీ, మణికంట బాబు, చెక్క నాగేంద్రబాబు, లోక నాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ దీపు, మదమంచి యశ్వంత్ కలిసి అభినందించారు.






వీర సింహారెడ్డి చిత్రయూనిట్‌కు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యాలు

## వంద పాఠశాలలో వేమన పద్య పోటీల గోడపత్రికల ఆవిష్కరణ

అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో

ప్రజా కవి వేమన జయంతి సందర్భంగా 19వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా 100 పాఠశాలల్లో వేమన పద్య పోటీలు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ వేమన ఫౌండేషన్ కార్యాలయంలో సోమవారం నాడు గోడపత్రికల ఆవిష్కరణ జరిగింది. ఆయా పాఠశాలలకు ప్రశంసాపత్రాలు, పథకాలు, వేమన పుస్తకాలు, గోడపత్రికలను బహుమతులుగా పంపడమైందని వేమన ఫౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో విశ్రాంత వైస్ ఛాన్స్‌లర్, ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య కూడా రామకృష్ణారెడ్డి, సభ్యులు యర్రగుంట కృష్ణారెడ్డి, యరపేటి లోకన్న, మాజీ రిజిస్ట్రా ర్ రవీంద్రరాజు, రైతు సంఘం నాయకులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






వేమన పద్య పోటీల గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యాలు

## పామిడిలో సంక్రాంతి సందడి

పామిడి, జనవరి 16 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురష్కరించుకుని ఆదివారం పట్టణం కిటకిటలాడింది. వస్త్రవ్యాపార రంగంలో పామిడి రెండవ ముంబాయిగా ప్రసిద్ధిగాంచడంతో వస్త్రాలు, వస్తువుల కొనుగోలు కోసం ప్రజల తరలిరావటం కారణంగా దుఖానాలు, అంగళ్ళు జనసంచారంతో సందడి సందడిగా వెల్లువిరిశాయి. పట్టణం, గ్రామాల్లోని దేవాలయాలన్నీ ప్రత్యేకంగా ముస్తాబై భక్తుల రద్దీతో కిటకిటలాడగా పూజలను చేపట్టిన భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ స్వాముల వారి కృపకు పాత్రులయ్యారు. ప్రజలు తమ తమ ఇళ్ళ ముంగిట రంగు రంగుల ముగ్గులను వేసి గొబ్బెమ్మలను పెట్టి తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులతో దర్శనమిచ్చారు. పలువురు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు ఒకరికొకరు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలను తెలియజేసుకున్నారు. నూతన సంవత్స రంలో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ప్రశాంతమైన జీవితాలను గడపాలని ఆకాంక్షించారు. హిందూ సాంప్రదాయం ఉట్టిపడేలా తెలుగు వారందరూ గొప్పగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని పండుగ విశిష్టతను వివరించారు. సోమవారం కనుమ పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## గోపూజలో పాల్గొన్న చింతలరాయుని ఆలయ చైర్మన్ బాణా



గోపూజలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డితో కలిసి పాల్గొన్న బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 16 ప్రభాతవార్త

కనుమ పండుగ సందర్భంగా తాడిప త్రి పట్టణంలోని పురాతన శ్రీచింతల వేం కటరమణస్వామి ఆలయ కమిటీచై ర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమలలోని గోశాలలో జరిగిన గో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వారు శ్రీవారి మెట్టు నుండి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. అనంతరం బాణా నాగేశ్వర్‌రెడ్డి తలనీలాలు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు. అదేవిధంగా తిరుమల గోశాలలో జరిగిన గోపూజలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డితో కలిసి బాణా నాగేశ్వర్‌రెడ్డి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. అన ంతరం వేదపండితులు టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డితో పాటు బాణా నాగేశ్వర్‌రెడ్డికి స్వామివారి శేషవస్త్రం కప్పి స్వామివారి తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వదించారు.